www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 3 మే 2023
5
అన్నమయ్య

బాలుడిపై కుక్కల దాడి

గాయపడిన రియాన్

రాజంపేట అర్బన్ : పట్టణ పరిధిలోని ఎర్రబల్లిలో మంగళవారం షేక్ రియాన్ అనే మూడేళ్ల బాలుడిపై కుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. ఇంటి ముందు కూర్చుని ఆడుకుంటూ ఉండగా కుక్కలు దాడి చేసినట్లు సమాచారం. తీవ్రంగా గాయపడిన బాలుడిని తండ్రి షేక్ మజీద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మున్సిపల్ కమిషనర్ జనార్ధన్‌రెడ్డి ఆదేశాల మేరకు శానిటరీ ఇన్‌స్పెక్టర్ శంకర్ సిబ్బందితో కలిసి ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందుతున్న బాలుడిని, కుటుంబాన్ని పరామర్శించారు. దాడికి పాల్పడిన కుక్కను వెంటనే పట్టుకుని తరలిస్తామని వారు భరోసా కల్పించారు. రాజంపేటలో వరుస కుక్కల దాడి ఘటనలు ప్రజలను బెంబేలెత్తిస్తున్నాయి. ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు పురపాలక సంస్థ కుక్కలను పట్టుకొని వేరే ప్రదేశాలకు తరలించడం అవి తిరిగి మళ్లీ యధా స్థానానికి చేరుకుని దాడులకు పాల్పడుతుండడంతో ప్రజలు అసహనానికి గురవుతున్నారు. ఇందుకు శాశ్వత పరిష్కారం కావాలని కోరుతున్నారు.

ప్రసూతి మరణాలు లేకుండా చూడాలి : కలెక్టర్

పిహెచ్‌సిలో మందుల స్టాక్ వివరాలను పరిశీలిస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి-టి.సుండుపల్లె

ప్రసూతి మరణాలు లేకుండా ప్రత్యేక దృష్టి సారించాలని సిబ్బందికి కలెక్టర్ గిరీష ఆదేశించారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మొదట మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని మెయిన్ స్టోర్‌ను తనిఖీ చేశారు. ఏపే స్టాక్ వచ్చింది, ఎంత వచ్చింది, వాటి వినియోగం, ఎలాంటి మందులు ఎక్కువగా అవసరం అవుతున్నాయి, అవసరమైనంత స్టాక్ ఉందా, మందుల సరఫరా, వినియోగం తదితరాలపై వివరాలు అడిగి తెలుసుకుని సంబంధిత రికార్డులను పరిశీలించారు. తర్వాత సమీపంలోని అంగన్వాడీ కేంద్రంను సందర్శించారు. కేంద్రం పరిధిలో ఎంతమంది పిల్లలు, గర్భిణులు, బాలింతలు ఉన్నారు, రక్తహీనత కలిగిన వారు ఎంతమంది తదితర వివరాలను అంగన్వాడీ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కేంద్రంలో ఉన్న గర్భిణులకు ప్రతి రోజు పౌష్టికాహారం అందుతోందా లేదా, అంగన్వాడీ, వైద్య ఆరోగ్య కార్యకర్త రోజు ఇంటికి వస్తున్నారా, ఆరోగ్య పరీక్షలు చేస్తున్నారా, రక్త పరీక్షలు ఎప్పుడు చేశారు అన్న విషయాలపై వారితో ఆరా తీశారు. ఈ సందర్భంగా ఒక గర్భిణికి రక్త పరీక్ష చేసే విధానాన్ని కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. సదరు కేంద్రం సచివాలయ పరిధిలో మొత్తం ఎంతమంది గర్భవతులు, పిల్లలు ఉన్నారని అంగన్వాడి సచివాలయ సిబ్బందిని ప్రశ్నించగా 74 మంది గర్భిణులు, 66 మంది చిన్న పిల్లలు ఉన్నట్లు కలెక్టర్‌కు వివరించారు. పిల్లలందరికీ ఆధార్ నెంబర్లు అనుసంధానం చేశారా అని వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఏ స్త్రీ జన్మనిస్తూ మరణించకూడదని తెలిపారు. ఏ శిశువు జన్మిస్తూ మరణించరాదన్నారు. గర్భిణులు, బాలింతలు, పిల్లలకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని సూచించారు. పిల్లల ఆధార్ కార్డులను వందశాతం అనుసంధానం చేయాలని చెప్పారు. ఐసిడిఎస్, వైద్యశాఖ, సచివాలయ సిబ్బంది వద్దనున్న గర్భిణులు, పిల్లల డేటాలో స్వల్పంగా తేడాలు ఉన్నాయని, అందరూ సమన్వయంగా ఒకే రకంగా ఖచ్చితమైన డేటాను రూపొందించాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖలో కంటిన్జెంట్ కింద పనిచేస్తున్న సుబ్బయ్య.. ఇటీవల తనకు యాక్సిడెంట్ జరిగి కింద పడి సరిగా చెవులు వినపడడం లేదని.. హియరింగ్ మిషన్ ఇప్పించాలని కలెక్టర్‌ను వేడుకున్నారు. హియరింగ్ మిషన్‌ను మంజూరు చేస్తున్నామని, అతని పేరు, వివరాలను వెంటనే జిల్లా కేంద్రంలోని వికలాంగ శాఖకు పంపించాలని ఎంపిడిఒను కలెక్టర్ ఆదేశించారు. సమస్యపై వెంటనే స్పందించినందుకు కలెక్టరుకు సుబ్బయ్య కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో డిఎంహెచ్ఒ డాక్టర్ కొండయ్య, ఐసిడిఎస్ పీడీ ధనలక్ష్మి, తహశీల్దార్ మహబూబ్ చాంద్, ఎంపిడిఒ రామచంద్ర, ఎంఇఒ వెంకటేష్ నాయక్, వైద్య ఆరోగ్యశాఖ, ఐసిడిఎస్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

'దాచూరి' సేవలు చిరస్మరణీయం : యుటిఎఫ్

ప్రజాశక్తి-పీలేరు

తూర్పు రాయలసీమ మాజీ శాసనమండలి సభ్యులు దివంగత దాచూరి రామిరెడ్డికి పీలేరు యుటిఎఫ్ నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. దాచూరి 7వ వర్ధంతిని పురస్కరించుకుని మంగళవారం పీలేరు యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో యుటిఎఫ్ నాయకులు సమావేశమై దివంగత నేతకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రామిరెడ్డి ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, కర్షక వర్గాలకు ఎనలేని సేవ చేశారని, ఎమ్మెల్సీగా ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని, సమాజ శ్రేయస్సుకు ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, కర్షకులు ఆయనను ఆదర్శంగా తీసుకుని ఎదగాలని రాష్ట్ర నాయకులు సదాశివరెడ్డి కోరారు. ప్రస్తుతం అమల్లో ఉన్న రీ గ్రూప్ స్కేల్, ఆటోమేటిక్ అడ్వాన్స్మెంట్ స్కేల్స్ లాంటి ఎన్నో మహోన్నతమైనటువంటి అంశాలను ఉద్యోగులకు సాధించిపెట్టిన గొప్ప నాయకుడని పేర్కొన్నారు. విధాన పరిషత్‌లో రెండు సార్లు ఎన్నుకోబడి పిడిఎఫ్ నాయకుడిగా పనిచేశారని గుర్తు చేశారు. ఈ నేతకు ప్రత్యేకించి చిత్తూరు జిల్లా అంటే ఎనలేని అభిమానమని పేర్కొన్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు రాధాకృష్ణ, చంద్రశేఖర్, శివారెడ్డి, అక్రం బాష, విజయ్, సంగారెడ్డి, ఈశ్వర మహేంద్ర, నారాయణ నాయుడు, మునిరెడ్డి, మోహన్ రెడ్డి, రమేష్ రెడ్డి, వెంకటరమణ, దేవేందర్ రెడ్డి, మహేంద్ర, వేణుగోపాల్, తదితర నాయకులు పాల్గొన్నారు.

రామిరెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

నత్తనడకన బస్టాండ్ నిర్మాణం

- మౌలిక వసతులూ మృగ్యం
- ప్రయాణికులకు తప్పని అసౌకర్యాలు
- రూ.2.50 కోట్ల పనుల్లో నాణ్యత కరువు!

అసంపూర్తిగా బస్టాండ్ నిర్మాణ పనులు

ప్రజాశక్తి-రాయచోటి

జిల్లా కేంద్రమైన రాయచోటిలో ఆర్‌టిసి బస్టాండ్ నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయి. గత ఏడాది సెప్టెంబర్‌లో పనులు ప్రారంభించారు. నెలలు గుడుస్తున్నా పనులు మాత్రం ముందుకు సాగడం లేదు. జిల్లా కేంద్రమైనప్పటికీ ఆర్‌టిసి సేవలు అధ్వానంగా ఉన్నాయి. బస్టాండ్ ప్రాంతమంతా దుర్గంధభరితంగా తయారైంది. బస్టాండ్‌లో ప్రయాణికులు కూర్చునేందుకు కనీసం సరైన కుర్చీలు కూడా లేవు. మరుగుదొడ్లు కూడా సరిగా లేవు. రూ.2.50 కోట్ల నిధులతో బస్టాండ్‌కు మరమ్మతులు చేపట్టాలని పనులు ప్రారంభించారు. ప్రస్తుతం 9 ప్లాట్ ఫామ్‌లో ఉన్నాయి. అదనంగా మరో 5 ప్లాట్ ఫామ్‌లను పెంచారు. ప్రహరీ గోడను పగలగొట్టి నిర్మాణ పనులు చేపట్టారు. బస్సు వచ్చిందంటే జనాలు ఒకరినొకరు తోసుకుంటూ సీట్ల కోసం పోటీ పడాల్సిన పరిస్థితి ఉంది. రాయచోటి నుండి ప్రతి రోజూ తిరుపతి, మదనపల్లి పీలేరు, చిత్తూరు, కడప, బెంగళూరు వంటి ప్రాంతాలకు నిత్యం వ్యాపారులు, విద్యార్థులు, ప్రయాణికులు భారీ సంఖ్యలో ప్రయాణిస్తుంటారు. బస్టాండ్ ప్రాంతం అంతా కూడా సౌకర్యాలతో కొట్టుమిట్టాడుతుంది. గతంలో గ్రామీణ ప్రాంతాలకు కూడా బస్సు సౌకర్యాలు ఉండేవి. కొంతకాలంగా గ్రామీణ సర్వీసులను రద్దు చేయడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బస్సులు వచ్చినప్పుడు ఒక్కసారిగా దుమ్ము పైకి లేచి ప్రయాణికులకు ఇబ్బంది కలిగే విధంగా బస్టాండ్ ప్రాంతం ఉంటుంది. సిసి రోడ్లు లేక దుమ్ముతో నిండుకొంది. వేసవికాలంలో ప్రయాణికులు తాగునీటి కోసం నానా తిప్పలు పడాల్సిన పరిస్థితి ఇక్కడ నెలకొంది. ఓ దాత ప్రయాణికుల కోసం ఏర్పాటు చేసిన జల్ మందిర్‌ను కూడా కొత్త బస్టాండ్ ఆవరణ నిర్మాణంతో వాటిని తొలగించారు. మలమూత్ర విసర్జనకు కూడా సరైన సదుపాయాలు లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బస్టాండ్ ఆవరణలో మూత్ర విసర్జనకు ఏర్పాటు చేసినప్పటికీ నీటి సౌకర్యం లేకపోవడంతో ఆ ప్రాంతంలో మూత్ర విసర్జన చేయడం సరిగా అవి పాల్గొనలేకపోవడంతో దుర్వాసన భరితంగా మారి రోగాలకు నిలయంగా మారింది. ప్రయాణికుల సౌకర్యం కోసం ఏర్పాటు చేసిన ఫ్యాన్లు కూడా తిరగకపోవడంతో చెమటలు కక్కుకుంటూ ఇబ్బందులు పడుతూ బస్టాండ్‌లోనే వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రయాణికులకు వినోదం కోసం ఏర్పాటు చేసిన టివిలు కూడా మూలన పడ్డాయి. నూతన బస్టాండ్ సముదాయం నిర్మాణం కోసం ప్రభుత్వం నిధులు కేటాయించినప్పటికీ అభివృద్ధి పనులు సాగుతూనే ఉన్నాయి. ఆర్‌ఎం, డిఎం కార్యాలయాల నిర్మాణం చేపట్టాల్సి ఉంది. అధికారులు ఎటు తేల్చకుండా మీనా మేషాలు లెక్కేస్తూ కాలయాపన చేయడంతో 45 రోజులుగా నిర్మాణం పనులు ఎక్కడికి అక్కడ ఆగిపోయాయి. ఎప్పుడు భవన నిర్మాణం జరుగుతుందో ప్రయాణికులు ఇక్కట్లు ఎప్పుడు తీర్తాయో అని స్థానికులు ఎదురుచూస్తున్నారు. రాయచోటి ప్రాంతం అన్నమయ్య జిల్లాగా ఏర్పడి సంవత్సరం అవుతున్నప్పటికీ నేటికీ అభివృద్ధికి ఇంకా అనుకున్నంత స్థాయిలో జరగకపోవడంతో పలువురు జిల్లా అయిన అభివృద్ధి మాత్రం సాగుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజాప్రతినిధులు, ఆర్టీసీ ఉన్నతాధికారులు సత్వరమే స్పందించి ప్రయాణికుల ఇక్కట్లు తీర్చే విధంగా నూతన బస్టాండ్ నిర్మాణం దరిద్రం చేపట్టాలని ప్రజలకు కావలసిన సౌకర్యాలు ఏర్పాటుచేసి అభివృద్ధికి శ్రీకారం చుడతారని ప్రయాణికులు కోరుతున్నారు.

ఉపయోగంలో లేని మరుగుదొడ్లు

తాగు నీటిని ఏర్పాటు చేయాలి

ఆర్‌టిసి బస్టాండ్ ఆవరణంలో ప్రయాణికులకు తాగునీటిని వెంటనే ఏర్పాటు చేయాలి. ఫ్యాన్లు, టివిలకు వెంటనే మరమ్మతులు చేపట్టాలి. బస్టాండు ప్రాంతమంతా దుర్గంధభరితంగా తయారైంది.

- రాజశేఖర్, ప్రయాణికుడు, కమలామర్రి, గాలివీడు.

మే చివరి నాటికి పూర్తి చేస్తాం

మే చివరినాటికి ఆర్‌టిసి బస్టాండ్ నిర్మాణ పనులను పూర్తి చేస్తాం. నిర్మాణ పనులు చేపట్టడంతో తాగునీటి వసతి ఏర్పాటుకు ఆటంకం ఏర్పడింది. ఫ్యాన్లు, టివిలకు మరమ్మతులు చేపడతాం.

- రాము, ఆర్‌టిసి ఆర్‌ఎం, రాయచోటి.

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా

ప్రజావ్యతిరేక పాలనను ఎండగట్టాలి

- మాజీ ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

ప్రజాశక్తి- మదనపల్లె అర్బన్

ఎపిని రాజధాని లేని రాష్ట్రంగా చేసిన ఘనత వైసిపికే దక్కుతుందని, రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని జగన్ సర్కార్ ఖూనీ చేస్తోందని మదనపల్లె మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆరోపించారు. మంగళవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసిన ముఖ్యమంత్రి జగన్‌దేనన్నారు. 33 వేల ఎకరాల భూమిని రైతులు ప్రభుత్వానికి అప్పగిస్తే వారిపైనే అరాచకం చేయడం దూర్మార్గమన్నారు. రాష్ట్రంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో ఇంటింటికీ వెళ్లి బలవంతంగా స్టిక్కర్లు వేయడాన్ని తప్పుపట్టారు. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు నాయుడు ఏలాంటి కేసులు లేవన్నారు. నాలుగు ఏళ్ల కాలంలోనే ప్రభుత్వ వ్యవస్థలన్నింటిని వైసిపి ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని ధ్వజమెత్తారు.టీచర్లపైన వున్న కక్ష్యతో విద్యార్థులను ఇబ్బంది పెడుతున్నారని విమర్శించారు. వివాద రహితుడైన రజనీకాంత్‌పై అధికార పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు ఆరోపణలు చేయడాన్ని ఖండించారు. రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక పాలనను ఎండ గట్టడానికే జగనాసుర వధ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఎస్.ఎ.మస్తాన్ మాట్లాడుతూ టిడిపి నిర్వహిస్తున్న భాదుడే బాదుడు, ఇదేం కర్మ రాష్ట్రానికి ప్రజల మన్ననలు అందుకుందన్నారు. సమావేశంలో నాయకులు నాదెళ్ల విద్యా సాగర్, షంషీర్, ఇంతియాజ్, రమణ, హరి, శ్రీరాములు, వేమయ్య మహబూబ్ బాషా, బండి అమర, శ్రీనివాసులు పాల్గొన్నారు.

అనిబిసెంట్ విశ్వవిద్యాలయంగా బిటి కళాశాల

ఉత్తర్వుల జారీకి సిఎం జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాలు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మదనపల్లి పరిసర ప్రాంతాల వారి దశాబ్దాల కల రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డి, మదనపల్లి ఎమ్మెల్యే నవాజ్ బాషా ద్వారా నెరవేరింది. విజయవాడలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని మంగళవారం కలిసి బిటి కళాశాలను డాక్టర్ అనిబిసెంట్ విశ్వవిద్యాలయం చేయాలని కోరారు. వెంటనే స్పందించిన ముఖ్యమంత్రి ఆమోదించి, ఉత్తర్వులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు.

సిఎం జగన్‌ను కలిసిన ఎంపీ, ఎమ్మెల్యే

బత్తాయికి 'వేరు' వైరస్

ఎండిపోతున్న చెట్లు - ఆందోళనలో రైతన్నలు

ప్రజాశక్తి- పులివెందుల టౌన్

బత్తాయికి వైరస్ సోకింది. దీంతో చెట్లను నిలువునా ఎండిపోతున్నాయి. జిల్లా వ్యాప్తంగా 63706 ఎకరాలు బత్తాయి సాగవుతుంటే.. పులివెందుల నియోజకవర్గంలో 12292 మంది రైతులు 42, 6509 ఎకరాల్లో బత్తాయి పంటను సాగుచేస్తున్నారు. బత్తాయి పంట చేతికి రావడానికి దాదాపు ఐదేళ్ల సమయం పడుతుంది. ఐదేళ్లు రైతులకు పెట్టుబడే తప్ప ఆదాయం మాత్రం ఉండదు. ఐదేళ్లపాటు అధిక వ్యయం చేసి తీరా ఆదాయం వచ్చే సమయంలో చెట్టుకు వేరుగొంగళి వైరస్ సోకి చెట్లు చనిపోతున్నాయి. సుమారు ఐదు శాతం మేర చెట్లు చనిపోతుండడంతో రైతన్నకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఎకరాకు వంద చెట్లు ఉంటే వాటిలో సుమారు. ఐదు నుంచి పది చెట్లకు వైరస్ సోకి నిలువునా ఎండిపోతున్నాయి. దీంతో రైతుకు ఏమి చేయాలో దిక్కు తోచని పరిస్థితి నెలకంది. అన్ని రకాల మందులు పిచికారి చేసినా ఎండిపోతూనే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో వైరస్ సోకినా చాలా తక్కువ స్థాయిలో ఉండేదని పేర్కొన్నారుఉ. ప్రస్తుతం వాతావరణం మారుతుండంతో అనేక రసాయన ఎరువులు వాడినా చెట్లు చనిపోతున్నాయని వాపోయారు. ప్రభుత్వమే వైరస్ నివారణకు తగు సలహాలు సూచలు ఇచ్చి ఆదుకోవాలని కోరుతున్నారు.

మండలాల వారిగా..

మండలం పేరు	రైతుల సంఖ్య	ఎకరాలు
చక్రాయపేట	142	329
లింగాల	2635	8961
సింహాద్రిపురం	4417	17036
పులివెందుల	994	3314
వేముల	1102	3223
తొండూరు	2266	7154
వేంపల్లి	736	2282

వైరస్ సోకడంతో ఎండిపోయిన బత్తాయి చెట్లు

50 చెట్లు చనిపోయాయి

ఐదెకరాల పొలంలో చీనీచెట్లు వేశాను. వాటిలో 50 చెట్లు చనిపోయాయి. నిత్యం తోటలో ఉంటాను. కాని పురుగుల బారి నుండి చెట్లను రక్షించుకోలేకపోయాను. 8 సంవత్సరాల చెట్టుకు 70 నుంచి 90 కేజీలు కాయలు వస్తాయి. 50 చెట్లు చనిపోవడం వల్ల దాదాపు నాలుగు టన్నుల నష్టం వాటిల్లింది. మందులు కొట్టినా ప్రయోజనం లేదన్నారు.

-రాచమల్లు కరుణాకర్ రెడ్డి బోనాల గ్రామం లింగాల మండలం

ట్రైకో డెర్మా, మైక్రోరైజా పిచికారి చేయాలి

బత్తాయికి వేరుకుళ్లు పురుగు వల్ల చెట్లు చనిపోతున్నాయి. రైతులు ట్రైకోడెర్మా, మైకోరైజ మందులను పిచి కారి చేయాలన్నారు. చెట్టు చుట్టూ ఒక అడుగు మట్టిని తీసి ఎరువులో ట్రైకో డెర్మా, కానీ మైక్రోరైజా కానీ కలిపి చెట్టుకు చల్లి నీరు కట్టాలి.. తేమ శాతం తగ్గకుండా చూసుకోవాలి. గొంగళి పురుగు సోకే చెట్టు ప్రారంభ దశలో ఆకుపచ్చగా మారుతుంది. గమనించి మందులు పిచికారి చేసుకోవాలి.

- రాఘువేంద్రారెడ్డి, ఉద్యానవనాధికారి

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న టిడిపి నాయకులు

రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం : టిడిపి

ప్రజాశక్తి రాయచోటి

రాష్ట్రం అభివృద్ధి చెందిందంటే అది చంద్రబాబు కృషి వల్లేనని, గెలిచినా, ఓడినా ఏదో ఒకటి చేయాలనే తపన ఆయనలో ఉందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి గాజులఖాదర్‌బాష పేర్కొన్నారు. మంగళవారం నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి రమేష్‌కుమార్‌రెడ్డి ఆదేశానుసారం 21వ వార్డులో ఇదేం ఖర్మ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. విద్యుత్ ఛార్జీలు, పన్నుల భారం, పెట్రోల్, డీజిల్, పెట్రోల్, నిత్యావసర సరుకుల ధరలు ఆకాశానంటున్నాయని తెలిపారు. వాటిని అదుపు చేయలేని స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉండడంశోచనీయమని పేర్కొన్నారు. చంద్రబాబు ప్రభుత్వంలో బిసిలకు వస్తున్న సబ్సీడీ రుణాలు ప్రభుత్వం ఇవ్వడం లేదని ప్రజలు వాపోతున్నారని చెప్పారు. చంద్రన్న పెళ్లికానుక, బీమా తదితర పథకాలను వైసిపి ప్రభుత్వం రద్దు చేసిందని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేక మొదలైందని, రాబోవు ఎన్నికల్లో చిత్తుగా ఓడిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో యూ నిటీ ఇన్‌ఛార్జులు అమీర్జాన్, అబూజర్, రాజంపేట పార్లమెంటరీ ఎస్‌టి సెల్ ప్రధాన కార్యదర్శి రెడ్డయ్య తెలుగు యువత నాయకులు చోటు అలియాస్ హు స్సేన్ , హర్షద్, సల్మాన్ మల్లికార్జున, దావూద్, రమణ పాల్గొన్నారు.

రాస్తారోకోను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రభుత్వ రంగంలో ఉండాలని విశాఖ ఉక్కు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించబోయే రాస్తారోకోను విజయవంతం చేయాలని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన సిపిఐ, సిపిఎం, జనసేన, కాంగ్రెస్, రైతు, వ్యవసాయ కార్మికు సంఘాలు సమావేశం నిర్వహించాయి. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడతూ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న రాస్తోరోకోలో పార్టీలకు అతీతంగా పాల్గొన్నాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం లో సాంబశివ, రామాంజులు, ఫయాజ్, రామ్ శ్రీనివాస్, చెన్నకృష్ణ, పుల్లయ్య, రంగారెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాయకులు

ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డిని సన్మానిస్తున్న స్కూల్ యజమాన్యం

ఘనంగా 'విద్యోదయ' వార్షికోత్సవం

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

పట్టణంలోని విద్యోదయ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ వార్షికోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ 50 ఏళ్ల చరిత్ర కలిగిన విద్యోదయ స్కూల్ వార్షికోత్సవ వేడుకలకు హాజరు కావడం సంతోషంగా ఉందన్నారు. ఇంతటి ఘన చరిత్ర కలిగిన ఈ పాఠశాల భవిష్యత్తులో మరింత ఉత్తమ ఫలితాలు సాధించి చరిత్రలో నిలవాలని కోరుకుంటున్నానని చెప్పారు. ఎమ్మెల్సీగా ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలకు అండగా ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అనంతరం మున్సిపల్ చైర్‌పర్సన్ మనుజా కిరణ్‌రెడ్డి మాట్లాడుతూ జ్యోతిరావు పూలే, సావిత్రిభాయ్ పూలే ఇచ్చిన స్ఫూర్తితో నేటి మహిళలు విద్యావంతులై సమాజంలో ఎన్నో విజయాలు సాధిస్తున్నారని పేర్కొన్నారు. విద్య ద్వారానే సమాజ అభివృద్ధి సాధ్యమని మున్సిపల్ వైస్ చైర్మన్ జింక వెంకటా చలపతి వివరించారు. విద్యార్థులచే ప్రదర్శింపబడిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. పలువురు ప్రయివేటు విద్యా సంస్థల కరస్పాండెట్లు, అప్పుస్మా ప్రతినిధులకు ఆత్మీయ సన్మానం నిర్వహించారు. కార్యక్రమంలో విద్యోదయ, బ్లూమింగ్ ఫ్లవర్స్ ఇంగ్లీషు మీడియం హైస్కూల్ కరస్పాండెట్ ఝాన్సీలక్ష్మీ, ప్రిన్సిపల్ శ్రీనివాసులు, వివేకానంద విద్య సంస్థల చైర్మన్ ఎ.వేణుగోపాల్ నాయుడు, మాలమహానాడు జాతీయ నాయకులు యమలా సుదర్శనం పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డిని, గోల్డెన్ వ్యాలీ విద్యాసంస్థల అధినేత ఎన్.వి.రమణారెడ్డిని పలువురు కరస్పాండెంట్లు, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.

మహిళా విద్యతోనే అభివృద్ధి సాధ్యం

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మహిళలు విద్యావంతులైనప్పుడు కుటుంబం ఆర్థికం స్థితిగతుల్లో మార్పు వచ్చి అభివృద్ధి సాధ్యమవుతుందని ఫోర్డ్ సంస్థ డైరెక్టర్ జె.లలితమ్మ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక పోర్డు సంస్థ కార్యాలయంలో ఇంటర్మీడియట్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో అత్యున్నత మార్కులు సాధించిన సి.శిల్పాను ఫోర్డ్ సంస్థ ఆధ్వర్యంలో సత్కరించారు. ఈ సందర్భంగా లలితమ్మ మాట్లాడుతూ నేటి సమాజంలో బాలురను మించి బాలికలు విద్యలో రాణిస్తున్నారన్నారు. పేద కుటుంబంలో పుట్టినా క్రమశిక్షణ, పట్టుదలతో శిల్ప ఇంటర్ ఎంపిసిలో 991/1000 మార్కులు సాధించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఇంతటి ప్రగతి సాధించడానికి కారణమైన జ్ఞానాంబిక జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ వెంకటా చలపతి, రమాదేవిలు అభినందనీయులన్నారు. ముఖ్యమంత్రి వసతి, విద్యా దీవెన తదితర సంక్షేమ పథకాలతో విద్యాభివృద్ధికి దోహదపడుతున్నారన్నారు. విద్యార్థిని శిల్ప తల్లిదండ్రులైన వెంకటరత్నం, నిర్మలను కొనియాడారు. కార్యక్రమంలో ఫోర్డ్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థిని అభినందిస్తున్న లలితమ్మ

సంఘమిత్రలకు శిక్షణ ఇస్తున్న ఏపిఎం రజినికుమారి

'లోకోస్ యాప్' పై శిక్షణ

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

డ్వాక్రా సంఘాల సంఘ మిత్రులకు లోకోస్ యాప్ వినియోగంపై శిక్షణా కార్యక్రమాన్ని మంగళవారం స్థానిక మహిళా సమాఖ్య కార్యాలయంలో ఎపిఎం రజినికుమారి అధ్యక్షతన ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ పేదరిక నిర్మూలనలో భాగంగా డ్వాక్రా సంఘమిత్రలకు లోకోస్ యాప్ వినియోగముపై జిల్లాస్థాయిలో నాలుగు రోజులపాటు శిక్షణను ఇస్తున్నట్లు తెలిపారు. డ్వాక్రా సంఘ సభ్యులు యాప్ వినియోగించడం వలన అనేక ప్రయోజనాలను పొందవచ్చని అన్నారు. ఈ యాప్ ద్వారా పొదుపు నగదు చెల్లించవచ్చని, లావాదేవీలను క్రోడీకరించుకోవచ్చని, స్టేట్మెంట్ ను తయారు చేసుకోవడానికి అనువుగా ఉంటుందని తెలిపారు. ప్రతి సంఘ సభ్యులు తమ ప్రాథమిక సమాచారం, బ్యాంకు లావాదేవీలతో పాటు మహిళా సమాఖ్యకు సంబంధించిన ఇతర కార్యక్రమాలకు ఉపయోగించుకోవచ్చని అన్నారు. కార్యక్రమంలో సిసిలు, సెక్రటరీ, సంఘమిత్రలు పాల్గొన్నారు.

సందర్శకులకు భోజనాన్ని వడ్డిస్తున్న మాజీ ఎమ్మెల్యేలు

అన్నదానం గొప్పది

ప్రజాశక్తి-రామాపురం

అన్నదానం గొప్పదని మాజీ ఎమ్మెల్యేలు అర్.రమేష్ కుమార్‌రెడ్డి, గడికోట ద్వారనాథరెడ్డిలు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో మహాభారత యజ్ఞ కార్యక్రమంలో సరస్వతి పల్లికి చెందిన టిడిపి నాయకులు అన్నయ్య ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా పాల్గొని భోజనాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాభారత యజ్ఞం నిర్వహించడం శుభ సూచకం అన్నారు. మహాభారతం వల్ల చరిత్ర నీతి నిజాయితీ తెలుస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ నీతి మార్గంలో పయనించాలని భక్తి భావాన్ని అనుసరించాలన్నారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్‌రెడ్డి, నల్లగుట్టపల్లి సర్పంచ్ నాగభూషణ్ రెడ్డి, నాయకులు గడికోట భాస్కర్‌రెడ్డి, మహబూబ్‌బాషా, అన్నయ్య, బాబు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాద బాధితుడికి పరామర్శ

ప్రజాశక్తి-రామాపురం

ఆంజనేయులను పరామర్శిస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే

ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొంది ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్న నల్లగుట్టపల్లికి చెందిన వైసిపి కార్యకర్త ఆంజ నేయులను తిరుపతి ఎంపీ గురుప్రసాద్, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి కలసి పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వారి వెంట ఎస్‌సి సెల్ నాయ కులు శివశంకర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

దేవస్థాన భూ ఆక్రమణను అరికట్టాలి

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

అనంతపురం గ్రామంలో వెలిసిన గంగమ్మ దేవస్థానం చుట్టూ ఆక్రమణలు చేసుకున్న స్థలాలను, భూములను ఆక్రమణల నుంచి వెలికి తీసేంత వరకు దీక్ష కొనసాగిస్తామని గంగమ్మ తల్లి భూముల పరిరక్షణ సమితి కన్వీనర్ కొండూరు వెంకటరామరాజు, ఎస్ఆర్ ఆంజనేయరెడ్డి పేర్కొన్నారు సోమవారం లక్కిరెడ్డిపల్లి తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గంగమ్మ దేవాలయం చుట్టూ ఉన్న ప్రభుత్వ స్థలాలను గంగమ్మతల్లి గుడి పేరిట ఉన్న భూములను వెలికితీసి వాటికి పట్టాదారు పాస్‌బుక్కులను మంజూరు చేసి గుడికి అప్పజెప్పాలని కోరారు. జిల్లా స్థాయి అధికారులు చర్య తీసుకొని ఆక్రమణలను తొలగించి అమ్మవారు భూములను అమ్మవారి పేరిట వ్రాయించాలని వారి కోరారు. వీరికి మద్దతుగా పందేళ్ళపల్లి మాజీ ఎంపిటిసి, ఆర్.రాజేంద్రరెడ్డి ఉన్నతల మాజీ ఎంపిటిసి భాస్కర్‌రెడ్డి, మాజీ మండల వైస్ ప్రెసిడెంట్ టిడిపి మండల ఇన్‌ఛార్జి ఈశ్వరరావు, కృష్ణ, దప్పేపల్లి రవిరెడ్డి, మాజీ సర్పంచ్ రాయుడు, తిరుపతి, శ్రీరాములు, వెంకటరమణ, అబ్బాస్ అలీఖాన్, టివి రమణ, గంపల ఆంజ నేయులు, నల్లగాల్ల గంగాధర, శంకరప్ప సిపిఐ జిల్లా నాయకులు సిద్ధిగల శ్రీని వాసులు,సెల్లు శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు అబ్బవరం హరిబాబు, బాలరాజులు సంఘీభావం తెలిపారు.

5 నుంచి సమ్మర్ క్యాంప్ ప్రారంభం

ప్రజాశక్తి-గుర్రంకొండ

హైదరాబాద్ అభయ ఫౌండేషన్, గుర్రంకొండ రిడో సేవాసంస్థ సంయుక్తంగా వేసవి వెన్నెల సమ్మర్ క్యాంప్‌ను ఏర్పాటు చేసినట్లు డాక్టర్ ఐలా ఈశ్వరయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి సెలవులు వృధా కాకుండా విద్యార్థుల శ్రేయస్సు కోరి వారి ఉజ్వలమైన భవిష్యత్తు కొరకు గుర్రంకొండ, తరిగొండ ప్రాంతాలలో ఈ నెల 5,6 తేదీలలో ప్రారంభిస్తామని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలలో నాలుగవ తరగతినుంచి తొమ్మి దవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు ఈ క్యాంపుకు అర్హులని తెలిపారు. నెల రోజుల పాటు విద్యార్థులకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసము, జీవ నైపుణ్యాలు, నైతిక విలువలు, మానవతా విలు వలు, డ్రాయింగ్, పెయింటింగ్, భాషా నైపుణ్యాలు, కమ్యూనికేషన్ స్కిల్స్, నృత్యము, మ్యూజిక్, దేశ సంస్కృతి సంప్ర దాయాలు, కథలు, పాటలు, దేశభక్తి గీతాలు, భజన పాటలు, ఆటలు, గేమ్స్, మరియు సేవా దృక్పథం మొదలగు అంశా లలో అవగాహన నిమిత్తం ఒక నెలపాటు సమ్మర్ క్యాంప్ నిర్వహించనున్నట్లు తెలిపారు.

గ్రంథాలయంలో వేసవి శిక్షణా తరగతులు

ప్రజాశక్తి- కడప అర్బన్

జిల్లా గ్రంథాలయ సంస్థ జిల్లా వ్యాప్తంగా 62 శాఖా గ్రంథాలయాలలో ఈనెల 8 నుంచి జూన్ 11 వరకు వేసవి శిక్షణ శిబిరాలు నిర్వహించనున్నట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ ఎల్. ఉషారాణి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పిల్లలలో చదివే అలవాటును పెంపొందించడం, సృజనాత్మక శక్తి ని తెలుసుకునేలా చేయడం, అట ,పాటలతో పాటు గ్రంథాలయానికి వచ్చి చదువుకునే విధంగా అలవాటు చేయడం వేసవి శిబిరాల ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ సమ్మర్ క్యాంపు ఉదయం 8 నుంచి 12 వరకు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ శిక్షణా కు 6 వ తరగతి నుంచి 10 వ తరగతి చెదివే పిల్లలు అందరు పాల్గొనవచ్చని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలని వేసవి శిబిరాలలో పాల్గొనే విధంగా ప్రోత్సాహించాలన్నారు.

వేసవి శిబిరాలను వినియోగించుకోండి

కడప: స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ఆదేశాల మేరకు ఈనెల 31 వరకు కడపలోని వైయస్సార్ స్పోర్ట్స్ స్కూల్లో వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు స్పోర్ట్స్ స్కూల్ ప్రత్యేక అధికారి ఎస్. భాషా మోహిద్దీన్ తెలిపారు. ఆసక్తిగల క్రీడాకారులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

శ్రీ అనంతపద్మనాభస్వామి దేవాలయము
దిన్నెపాడు(గ్రా), లక్కిరెడ్డిపల్లె(మం) అన్నమయ్యజిల్లా.
e-Procurement Tender
NIT NO.COE/1295/2022-6 Dt: 12.12.2022
దేవాలయమునందు ప్రాకారము నిర్మాణము కొరకు ecProcurement ద్వారా టెండర్లు కోరడమైనది. వివరములకు https://tender.apeprocurement.gov.in వెబ్ సైట్‌ను చూడగలరు.
కార్యనిర్వహణాధికారి

మళ్లీ వైసిపిదే అధికారం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మళ్లీ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రావడం తథ్యమని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి తంబళ్లపల్లిలో గడపగడప మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలు అందు తున్నాయా లేదా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కొన్ని సమస్యలను సంబంధిత అధికారులతో చర్చించి అక్కడికక్కడే పరిష్కరించారు. ప్రతి ఒక్కరికి రేషన్ సరుకులు సకాలంలో అందేలా చూడాలన్నారు. నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పరిచి రాష్ట్రంలో నియోజ కవర్గాన్ని ప్రథమ స్థానంలో ఉండేలా చేస్తానని అన్నారు. ప్రజలు మరోమారు వైసిపిని ఆదరించాలని కోరారు. కార్య క్రమంలో సర్పంచ్ నీలుఫర్, మండల కన్వీనర్ చౌడేశ్వర్, రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ సురేంద్రనాథ్, సింగల్ విండో చైర్మన్ భార్గవ్ రెడ్డి మల్లయ్య కొండ చైర్మన్ రెడ్డి మాల్ రెడ్డి, రైతు సంఘం అధ్యక్షులు జై సింహారెడ్డి, వాటర్ షెడ్ చైర్మన్ వైవి.రమణారెడ్డి, తహశీల్దార్ కళావతి, ఎంపిడిఒ ఆనంద్‌కుమార్, ఎంఇఒ త్యాగరాజు, నారాయణరెడ్డి, వెంకటేష్ రెడ్డి, కరీం, సాదిక్, రామ్మూర్తి, జమాల్ బాషా పాల్గొన్నారు.

ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి

రక్తహీనత రహిత జిల్లా సాధనే లక్ష్యం

గర్భిణులకు రక్తపరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

ప్రజాశక్తి-గుర్రంకొండ

రక్తహీనత రహిత జిల్లా సాధనే లక్ష్యమని జిల్లా ఎఫ్‌పిసి నోడల్ అధికారి డాక్టర్ లోకవర్ధన్ పేర్కొన్నారు. కలెక్టర్ వారి ఆదేశాల మేరకు తరిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని కురవపల్లి, బిసి.కాలనీ, దళిత వాడ గ్రామాల్లోని గర్భిణులకు హెచ్‌బి పరీక్షలు నిర్వ హించి, రక్తహీనత గల తల్లులను గుర్తించారు. గర్భిణిగా ఉన్నపుడు 5వ నెలలో ఎంత హెచ్‌బి ఉంది, ఐరెన్ మాత్రలు చికిత్సలో ఉన్నపుడు క్రమంగా ఆరు, ఏడు నెలలలో ఎంత హెచ్‌బి పెరిగిందో సరిచేసు కోవాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణులకు ఇచ్చే వైఎస్ఆర్ సంపూర్ణ పోషన్ ద్వారా అందించు పౌష్టికాహారాన్ని సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ రమేష్, హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ రఫీ, ఎంఎల్‌హెచ్‌పిలు ప్రత్యూష, అనిత, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

నీటి సమస్యపై జడ్‌పి చైర్మన్‌కు వినతి

ప్రజాశక్తి-ఓబులవారిపల్లి

మండల పరిధిలోని మంగంపేట ఈద్గా దర్గా నందు నీటి సౌకర్యం లేనందున మంగంపేట ముస్లిం సోదరులందరూ కలసి గుంతకల్ రైల్వే బోర్డు మెంబర్ తల్లెం భరత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జడ్‌పి చైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డి దృష్టికి తీసుకవచ్చారు. ఈ సందర్భంగా జడ్‌పి చైర్మన్ మాట్లాడుతూ నీటి సమస్య తమ దృష్టికి తీసుకుని వచ్చిన ముస్లిం సోదరులకు చైర్మన్ ఈద్గా దర్గా నందు బోరు వేయిస్తానని తప్పకుండా నీటి సమస్య తీరుస్తానని ముస్లిం సోదరులకు హామీ ఇచ్చారు. రైల్వేబోర్డు మెంబర్, ముస్లిం సోదరులు జిల్లా పరిషత్ చైర్మన్ పూలమాలతో, శాలువాతో ఘనంగా సత్కరించారు. చైర్మన్ హామీ పట్ల ముస్లిం సోదరులు సంతోషం వ్యక్తం చేశారు. రైల్వే బోర్డు మెంబర్ మాట్లా డుతూ మంగంపేట తదితర గ్రామాల ప్రజలు ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకుని వస్తే సంబంధిత అధి.కారులతో కానీ నాయకులతో కానీ మాట్లాడి సమస్యను తీర్చడానికి ముందుండి సమస్యను తీరుస్తానని ప్రజలకి ముస్లిం సోదరులకు తెలిపారు.

జడ్‌పి చైర్మన్‌ను సత్కరిస్తున్న భరత్‌రెడ్డి

వైద్య సేవలను సద్వినియోగం చేసుకోండి

రోగులను పరీక్షిస్తున్న డాక్టర్ కిషోర్‌కుమార్

ప్రజాశక్తి-కలకడ

ఫ్యామిలీ ఫిజీ షియన్‌యన్ వైద్య సేవలను సద్వి నియోగం చేసుకోవా లని పిహెచ్‌సి వైద్యాధికారి కిషోర్‌కుమార్ రెడ్డి తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని దొడ్డిపల్లెలో ఫ్యామిలీ ఫిజిషియన్ కార్య క్రమం నిర్వహిం చినట్లు తెలిపారు. గ్రామస్తులకు వైద్య సేవలు అందించి మం దులు పంపిణీ చేసిన తెలిపారు. ప్రస్తుతం ఎండలు విపరీతంగా కాస్తున్న తరు ణంలో వడదెబ్బ బారిన పడే ప్రమాదముందని అన్నారు. కార్యక్రమంలో ఎఎన్ఎం, సి.లక్ష్మిదేవి, ఆశలు, పద్మావతి, 104 రోజా, రమేష్ పాల్గొన్నారు. **ఎర్రకోటపల్లిలో..** అకాల వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎర్రకోటపల్లి వైద్యాధికారి జవహర్‌బాబు పేర్కొన్నారు. మండలంలోని ఎర్రకోటపల్లి పిహెచ్‌సిలో ఆశాడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి బుధవారం, శనివా రాలలో వ్యాధి నిరోధక టీకాలు సంపూర్ణంగా నిర్వహించాలని తెలిపారు. కార్య క్రమంలో ఎంపి హెచ్ఇఒ జయరామయ్య, పిహెచ్ఎన్ సుబ్బరతమ్మ. ఎంపిహెచ్ఎన్, ముజీబ్‌బాషా ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

పోస్టల్ యూనియన్ గుర్తింపు రద్దు దుర్మార్గం

ప్రజాశక్తి-కడప అర్బన్

కేంద్ర ప్రభుత్వం రైతుల ఉద్యమానికి పోస్టల్ యూనియన్ ఆర్థిక సహాయం చేసిందని గుర్తింపు పొందిన యూనియన్ రద్దు చేయడం దుర్మార్గమని బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్, పెన్షనర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కళ్యా సుధాకర్ ఆకుల సుబ్బారావు అన్నారు. మంగళవారం బిఎస్ఎన్ఎల్ కార్యాలయం ఎదుట భోజన విరామ సమయంలో కేంద్ర ప్రభుత్వ తీరును నరసిస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతులకు ఆర్థిక సహాయం చేసిన మత్రాన ఎప్పటి నుచో గుర్తింపు పొందిన యూనియన్ను రద్దు చేయడాన్ని తవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులు, నాయకులు పాల్గొన్నారు.

నిరసన చేస్తున్న బిఎస్ఎన్ఎల్ యూనియన్ నాయకులు

సిఎం జగన్‌కు జ్ఞానోదయం కావాలి : పిసిసి

ప్రజాశక్తి - వేంపల్లె

మద్యానికి వ్యతిరేకంగా పులివెందుల పట్టణంలోని చెన్నారెడ్డి కాలనీకి చెందిన మహిళలు నిరసన చేపట్టారని, ఇప్పటికైనా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి జ్ఞానోదయం కలగాలని పిసిసి మీడియా చైర్మన్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. మంగళవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మేనిఫెస్టోలో చెప్పిందేమో దశలవారీ మద్యనిషేధం.. ఆచరణలో మాత్రం దశలవారీగా మద్య నిషా పథకంగా మారిందని విమర్శించారు. మద్యాన్ని జగన్ ప్రభుత్వం ఆదాయ వనరుగా చూడడం గర్హనీయమన్నారు. 2018-19లో రాష్ట్ర ఎక్సైజ్ ఆదాయం రూ.6220 కోట్లు కాగా, 2022-23లో అది రూ.25790 కోట్లు అన్నారు. ఇప్పటికైనా మద్య నిషేధాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే మహిళా ఓటర్లే రాష్ట్ర వ్యాప్తంగా వైసిపిని ఓడిస్తారని అన్నారు. పులివెందుల మహిళలు తమ మనోభావాలు తెలిసిన తర్వాతనైనా రాష్ట్ర వ్యాప్తంగా మద్యపాన నిషేధాన్ని అమలు చేయాలని కోరారు. లేకపోతే పులివెందుల మహిళా ఓటర్లే జగన్‌ను ఓడిస్తారని చెప్పారు.

టిబి కేసుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - చాపాడు

స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశా డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల నోడల్ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్రకుమార్ మాట్లాడుతూ టిబికి సంబంధించి ప్రతినెల ఐదు మందికి స్ఫూటం టెస్టులు చేయించాలన్నారు. టిబి ఉన్నవారిని ఎంఎల్‌హెచ్‌పిలు తప్పకుండా విజిట్ చేస్తూ, వారికి సంబంధించిన కార్డులో వివరాలు నమోదు చేయాలన్నారు. పిహెచ్‌సిలో ప్రతి నెల ఎనిమిదికి తగ్గకుండా ప్రసవాలు చేయించాలన్నారు. అంగన్వాడీలో పౌష్టికాహారం తీసుకునేలా ఆశాలు, ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పిలు చర్యలు తీసుకోవాలని సూచించారు. లెప్రసీ, హెచ్ఐవిలను గుర్తించి మందులు అందేలా చూడాలన్నారు. ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్‌లో తప్పనిసరిగా గర్భిణులకు పరీక్షలు నిర్వహించాలన్నారు. అన్ని రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో డాక్టర్ రాజేష్‌కుమార్, డాక్టర్ ఓబులేష్, డాక్టర్ కావ్యమాధురి, సిహెచ్ఓ రాముడు, టిబి సూపర్వైజర్ సురేష్‌బాబు, సూపర్వైజర్ సరస్వతి, క్లస్టర్ పర్యవేక్షకులు భాస్కర్, నారాయణరెడ్డి, రమేష్, వైద్య సిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు

నేడు గుంతచియ్యపాడులో పోటీలు

ప్రజాశక్తి- చాపాడు

మండలంలోని గుంతచియ్యపాడు గ్రామంలో బుధవారం ఓల్డ్ కేటగిరి ఎడ్ల బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. రుక్మిణి వేణుగోపాలస్వామి సహిత గరుత్మంతా మహాకుంభాభిషేక మహోత్సవం సందర్భంగా ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. మొదటి స్థానంలో నిలిచిన ఎడ్ల యజమానులకు రూ.50వేలు, రెండవ బహుమతి రూ.40వేలు, మూడవ బహుమతి రూ.30వేలు, 4వ బహుమతి రూ.20వేలు, ఐదవ బహుమతి రూ.10వేలు, 6వ బహుమతిగా రూ.5వేలు, ఏడవ బహుమతిగా రూ.3వేలు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

భూపేష్‌రెడ్డికి ధన్యవాదాలు

జమ్మలమడుగు రూరల్ : మండలంలోని గూడెంచెరువు పంచాయతీ పరిధిలోని రాజీవ్ కాలనీలో నీటి సమస్య ఏర్పడడంతో టిడిపి ఇన్‌ఛార్జి చదిపిరాళ్ళ భూపేష్ సుబ్బరామిరెడ్డి సహకారంతో నీటి సమస్య తీర్చారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. మంగళవారం భూపేష్‌రెడ్డి వాటర్ ట్యాంకుల ద్వారా నీటి సమస్య ఉన్న ప్రాంతాల్లో సరఫరా చేశారుకార్యక్రమంలో రమణారెడ్డి, దస్తగిరి, బాలు యాదవ్, అంజి, సాయి, శ్రీరాములు పాల్గొన్నారు.

అదనపు బస్సు సర్వీసు నడపాలని వినతి

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

జమ్మలమడుగు నుండి పెద్దముడియం పట్టణానికి ప్రజల అవసరార్థం అదనపు సర్వీసు బస్సు నడపాలని సిపిఎం జమ్మలమడుగు కార్యదర్శి వీరనాల శివనారాయణ కోరారు. ఆ మేరకు మంగళవారం ఆర్‌టిసి డిపో కార్యాలయంలో అధికారి రాజుకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా శివనారాయణ మాట్లాడుతూ జమ్మలమడుగు నుండి ఆళ్లగడ్డకు రెండు రోజుల నుండి సుద్దపల్లి వద్ద రోడ్డు వేయడంతో అధికారులు సర్వీసులు నిలిపేశారన్నారు. దీంతో పెద్దముడియం వరకు అధికారులు ఒక సర్వీసుతో బస్సు నడుపుతున్నారన్నారు. ఇది ప్రజలకు ఇబ్బందిగా ఉందన్నారు. అటువైపు ఉప్పలపాడు, గుండ్లకుంట, బొడి తుప్పలపాడు, పాలురు వంటి గ్రామాలు అనేకం ఉన్నాయన్నారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజల అవసరాల కోసం అధికారులు అదనంగా మరో బస్సు సర్వీసు నడపాలని కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో రాజు, మల్లేష్ పాల్గొన్నారు.

రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ ఇస్తున్న ఎస్ఐ పి.రామకృష్ణ

రౌడీషీటర్లు సత్ప్రవర్తన కలిగి ఉండాలి

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

మండల పరిధిలోని రౌడీ షీటర్లు సత్ప్రవర్తన కలిగి ఉండాలని స్థానిక ఎస్ఐ పి.రామకృష్ణ అన్నారు. మంగళవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో వివిధ కేసుల్లో రౌడీ షీటర్లగా ఉన్న వారిని సమావేశపరిచి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో యువత ఉన్నత విద్యను అభ్యసించి, జీవితంలో మంచి స్థాయికి ఎదగాల్సిన సమయంలో, అనుకోని సందర్భాలలో, ఆవేశాల కారణంగా జరిగిన సంఘటనలకు రౌడీ షీటర్లుగా ముద్రపడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. రౌడీ షీటర్లగా ముద్రపడిన వారు కొత్తగా గొడవలలో పాల్గొనకుండా సత్ప్రవర్తనతో ఉండాలని తెలిపారు. జాబితాలోని ప్రతి ఒక్కరిపై పోలీసుల నిఘా నిత్యం కొనసాగు తుందని, పోలీసుల సూచనల మేరకు ఎటువంటి గొడవలు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొనకుండా, మంచి ప్రవర్తనతో జీవనం సాగించే వారిని భవిష్యత్తులో రౌడీ షీటర్ జాబితా నుంచి తొలగించడానికి అవకాశం ఉందన్నారు. మద్యపానం, గంజాయి, మాదకద్రవ్యాల వినియోగం, అసాంఘిక కార్యకలాపాలకు యువత దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

గాలివీడులో గాలిటమ్మ జాతర

ప్రజాశక్తి-గాలివీడు

పట్టణంలో గాలివీటమ్మ జాతరను వీరబల్లి వాస్తవ్యులు గాలివీటి విశ్వనాథరెడ్డి, కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. పట్టు వస్త్రాలు సమర్పించి మేళ తాళాలు, డప్పులతో వాయిద్యాలు, చక్క భజనలతో ఊరేగింపుగా తీసుకొచ్చారు. ఊరేగింపులో వైఎస్ ఎంపిపి మిట్టపల్లి యదుభూషణ్‌రెడ్డి, సర్పంచ్ మిట్టపల్లి లక్ష్మీదేవి మాజీ ఎంపిపి అరుణమ్మ, మాజీ సర్పంచ్ మధుసూదన్‌రెడ్డి, అధ్యక్షుడు వేదమూర్తిరెడ్డి, హేమ కుమార్‌రెడ్డి, మహేష్ సూరిబాబు, సుబ్బారెడ్డి, గంగాధర్ నాయుడు పాల్గొన్నారు.

ఎద్దులతో ఊరేగింపుగా వెళుతున్న రైతు తలారి కుమార్

కాడెద్దులతో రైతు ఊరేగింపు

ప్రజాశక్తి-గాలివీడు

పట్టణంలో మంగళవారం గేటు నుంచి దక్షిణ గడ్డ హరిజనవాడ వరకు కాడెద్దులతో రైతు ఊరేగింపు ఉత్సాహంగా ఘనంగా జరిగింది. ఆరు దంతాలతో ఉన్న జత ఎద్దులను రూ.1.80 లక్షలకు దక్షిణగడ్డ హరిజనవాడ కు చెందిన తలారికుమార్ కొనుగోలు చేసి వాటిని ఇంటి వరకు బ్యాండు మేళాలతో, డప్పు వాయిద్యాలతో ఊరేగింపుగా ఇంటికి తీసుకువెళ్లారు. గతంలో ఇలా కొనుగోలు చేసిన ఎద్దులను ఊరేగింపు చేసేవారని ప్రస్తుత కాలంలో ఇలా చేయడంతో ప్రజలు ఆసక్తిగా తిలకించారు.

13న జాతీయ లోక్ అదాలత్

ప్రజాశక్తి-తంబళ్లపల్లె

స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో ఈనెల 13న జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం జరుగుతుందని ఇన్‌ఛార్జి మండల న్యాయ సేవా సంఘం అధ్యక్షుడు, స్థానిక న్యాయమూర్తి హసీఫా సుల్తానా తెలిపారు. క్రిమినల్ సివిల్ కాంపౌండ్ బుల్, ఎన్ఐ యాక్ట్, బ్యాంక్ రికవరీ కేసులు కక్షితరుల ఇరువు వర్గాల సమ్మతితో పరిష్కరించడం జరుగుతుందన్నారు. లోక్‌అదాలత్‌లో పరిష్కరించిన కేసులకు వారికి కోర్టు ఫీజులు చెల్లిస్తారని చెప్పారు. ఈ అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

విజయవాడకు బస్సు ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి-కలసపాడు

మండలంలోని ప్రజా ప్రతినిధుల ప్రజల సౌకర్యార్థం, బద్వేల్ డిపో నుండి వయా కలసపాడు మీదుగా విజయవాడకు బస్సులు ఏర్పాటు చేయాలని, మండల వైస్ ఎంపిపి అన్నారెడ్డి, భాస్కర్‌రెడ్డిలు ఆర్‌టిసి చైర్మన్‌కు వినతిపత్రం సమర్పించారు. మంగళవారం పోరుమామిళ్ల బస్టాండ్ పరిశీలించిన అనంతరం కలసపాడు మండలంలోని బస్టాండ్‌కు కావలసిన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలన్నారు. ఎమ్మెల్సీ గోవిందరెడ్డి మా ప్రాంత అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని అన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

సిఎం రిలీఫ్ ఫండ్ పేదల ఆరోగ్యానికి భద్రత

ప్రజాశక్తి - ముద్దనూరు

ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజల ఆరోగ్యానికి భద్రత అని మాజీ ఎంపిపి మునిరాజారెడ్డి అన్నారు. మండలంలోని పెనికలపాడు గ్రామానికి చెందిన లబ్ధి దారుడు పెద్ద సుబ్బ రాయుడుకు మంగళవారం మునిరాజా రెడ్డి ఆధ్వ ర్యంలో సిఎం రిలీఫ్ ఫండ్ రూ.2 లక్షలు చెక్కు ను అందజేశారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లా డుతూ వివిధ రకాల జ బ్బులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన బాధితులకు సిఎం రిలీఫ్ ఫండ్ ఒక వరం అన్నారు. ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి సహాయ సహకారాలతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి నిధులు మంజూరైనట్లు తెలిపారు. మండల కన్వీనర్ శ్రీధర్ రెడ్డి, నాయకులు భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

నేడు వాహనాలకు వేలం

ప్రజాశక్తి - జమ్మలమడుగు

వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలకు బుధవారం స్థానిక స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో స్టేషన్ ఆవరణలో వేలం వేస్తున్నట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇన్‌స్పెక్టర్ కే.ఎస్ లత ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగలవారు తమ ఆధార్ కార్డు, ఏదైనా ప్రూఫ్ తీసుకొని వేలంలో పాల్గొనవచ్చునని ఆమె సూచించారు.

తిరుణాలకు ఎంపీకి ఆహ్వానం

ప్రజాశక్తి-సంబేపల్లి

ఈ నెల 5న సంబేపల్లెల జరిగే శ్రీ దేవర రాయి నల్లగంగమ్మ తల్లి తిరుణాలలో పాల్గొనాలని తిరుపతి ఎంపీ గురుమూర్తిని ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానించారు. మంగళవారం ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎంపీకి ఆహ్వాన పత్రికను అందించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్‌బాషా, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్‌రెడ్డి, సర్పంచుల సంఘ అధ్యక్షుడు చిదంబర్‌రెడ్డి, మదనపల్లె పరిశీలకులు హాబీబుల్లాఖాన్, సర్పంచ్ రఘునాథరెడ్డి, ఎంపిటిసి శ్రీధర్‌రెడ్డి, బిసి సెల్ విజయ భాస్కర్, ఫయాజ్ అహమ్మద్, చెరువుక్రిందపల్లె, అమరనాథరెడ్డి పాల్గొన్నారు.

ఎంపీ గురుమూర్తిని ఆహ్వానిస్తున్న నాయకులు